
# పటాకులు

చతుర్వేదుల సీతారామయ్య



డాక్టరు మహేంద్ర లేబరేటరీ ఆఫీసు రూంలో కూర్చొని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. టేబుల్ మీద ఎదురుగా వున్న చార్టుల్ని దీర్ఘంగా పరిశీలిస్తున్నాడు. రోదశి శాస్త్రజ్ఞానానికి సంబంధించిన చార్టులు అవన్నీ. స్కైలాబ్‌కు సంబంధించిన పూర్తిడేటా ఎదురుగా వుంది.

"మానవ నివాసయోగ్యంకాని ఈ చంద్రమండలంలోకి వెళ్ళి వీళ్లు ఏంచేసినట్టూ? రాళ్ళూ రప్పలూ పోగుచేసుకొని వచ్చి పరిశోధనలు జరిపి ఏవో వెలగబెడుతున్నాం అంటున్నారు! వీళ్ళు చెప్పేదంతా నిజమేనా? దొంగమాటలు చెప్పి ఏదో భాగోతం ఆడుతున్నారు. మానవాభ్యుదయంకోసం చేస్తున్న పనులేం కావు! ఈ స్కైలాబ్ ఉద్దేశం ఏమిటి?

ఏం చేస్తున్నా సమయం చూసి ఒకళ్ళ మీద ఒకళ్లుచావుదెబ్బ తీయడానికి చూస్తూ న్నారులా వుంది! అణుశక్తిని బంధించి అదుపులోకి తీసుకొని కొన్ని సంవత్స రాలు అయింది. ఇంతవరకు దానివల్ల మానవుడికి కలిగిన సౌకర్యం ఏమీ లేదు. ఆ దృష్టితో చెప్పుకోదగ్గ ప్రయత్నాలు ఏమీ జరగలేదు. ఇంతవరకు అణుశక్తితో కార్గొవెసల్సుగాని, పాసింజర్ వెసల్సుగాని నడిపించినట్లు ఆధారాలు లేవు. జలాంత ర్గాముల్ని, యుద్ధనౌకల్ని మాత్రం అణు శక్తితో నడిపిస్తున్నారు. ఏడవ నౌకా దళానికి చెందిన 'ఎంటర్‌ప్రైజ్' ఉప యోగం ఏమిటి? చీకటి నౌకాదళంలో వున్నవన్నీ జలాంతర్గాములే అయినప్పుడు వాటి ఉపయోగం ఏమిటో తెలుస్తూనే వుంది. ఏడవ నౌకాదళం, చీకటి నౌకా దళాన్నుంచి ప్రపంచాన్ని కాపాడుతుందిట. ఒకళ్ళు హామీ ఇస్తున్నారు! చీకటి నౌకా దళం, ఏడవనౌకాదళాన్నుంచి ప్రపంచాన్ని ఉద్ధరిస్తుందని మరొకళ్ళు ఛాలెంజి చేస్తు న్నారు! వీళ్ళిద్దరికి ఎప్పుడు బెడుస్తుందో అప్పుడే మూడుతుంది అందరికీ!!

రోదశిలో అణుశక్తి బాంబులను ఒకళ్ళు ప్రదక్షిణ చేయిస్తుంటే, చంద్ర మండలంలోకి వెళ్ళి అక్కడ దాచేస్తు న్నారు మరొకళ్ళు! డబ్బు ఇంట్లో దాచు కుంటే దొంగలు దోచేస్తారు. బాంకులో వుంచుకుంటే సురక్షితం! చంద్ర మండలం సేవింగ్సు బాంకు ఒకళ్ళకు. రోదశి కరెంటు ఎక్కౌంటుగా పనిచే స్తోంది ఒకళ్ళకు! అవసరం వచ్చినప్పుడు అనుకున్నచోటప్రయోగించవచ్చు ఇబ్బంది లేకుండా.

తాటిచెట్టు ఎందుకు ఎక్కావంటే, దూడ మేతకోసం అన్నట్టు, చంద్రమండలంలో ఏంచేస్తున్నారంటే, భూగోళంమీద చోటు చాలడంలేదు కాబట్టి, కొంతమందిని అక్క డికి రవాణా చేయడానికి వీలౌతుందేమో చూస్తున్నాం అంటున్నారు! ఏదేనా ఎదురు జవాబు చెబుతే 'సూపర్ పవర్స్' అంటూ దబాయిస్తున్నారు. యీ భూగోళం మీద మానవజాతికి భవిష్యత్తులో శాంతిభద్ర తలు మాత్రం వుండబోవు! దీన్ని ప్రతి ఘటించి తీరాలి! ఏమైనాసరే!'' డాక్టరు మహేంద్ర బుర్ర వేడెక్కిపోతోంది ఆలో చిస్తూంటే.

రసాయినిక శాస్త్రంలో, అణుశాస్త్రంలో డాక్టరేట్ బిరుదులు పొంది, అంతర్జా తీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపా దించిన డాక్టరు మహేంద్ర ఆలోచనలు అంచనాలు సత్యదూరం కాకపోవచ్చు!

పురాణకాలంలో మహాఋషులు, పతి వ్రతలు శాపం యిస్తే లోకాలే భగ్గున మండిపోయేవిట! డాక్టరు మహేంద్ర తన శాస్త్ర పరిజ్ఞానంతో అల్లాంటి చిన్నసైజు- ఎఫెక్టు తీసుకురాగల సమర్ధుడు. మహా ఋషుల తపశ్శక్తి, పతివ్రతల పరువు లాంటిదే ఆయన సైంటిఫిక్ పరిజ్ఞానం! ఓ విధంగా ఆయనకూడ ఓ మహర్షి అని

చెప్పవచ్చు. జీవితం అంతా పరిశోధనల తోనే త్యాగం చేశాడు. పెళ్ళి చేసుకో లేదు. మానవాభ్యుదయం అన్నా, నైతిక విలువలన్నా అమిత గౌరవం గల మనిషి. ఈయన అసలు ఫిలాసఫర్ సైంటిస్టు అనే చెప్పాలి.

మానవ అభ్యుదయానికి కారకులైన గెలీలియో, న్యూటన్, రైట్ సోదరులు, ఫారడె, డార్విన్ మొదలైన శాస్త్రజ్ఞులజీవిత గాధల్ని క్షుణ్ణంగా చదివాడు. బెర్ట్రాండ్ రసెల్‌లాంటి వేదాంతులంటే అపరిమిత మైన గౌరవం ఈయనకు.

'డాక్టర్! మీరు వివాహం ఎందుకు చేసుకోలేదు?' అని ఎవరైనా ప్రశ్నిస్తే దానికి ఆయన సమాధానం చాలాక్లుప్తంగా వుండేది. 'తీరికలేక!' లేదా 'ఆ వ్యవధిని వృధాచేయడం దేనికి?' అంటాడు చిరు నవ్వుతో. సృష్టికి మూలం స్త్రీ అని పురా ణాలు చెబుతే చెప్పవచ్చు. ఈయన దృష్టిలో ఆమె మానవ పురోభివృద్ధికి తీరని అవరోధం! తాను వివాహం చేసు కొని వుంటే ఇంత గొప్ప శాస్త్రజ్ఞుణ్ణయ్యే వాడ్ని కాదని ఆయన సమాధానం!

*   *   *

కారు పోర్టికోలోకి వచ్చి ఆగింది. డ్రైవర్ దిగి వచ్చి డోర్ తెరిచి పక్కగా నిలుచున్నాడు. డాక్టరు మహేంద్ర కారు లోంచి దిగి, సరాసరి ఇంట్లోకి వెళ్ళి కూల బడ్డాడు. మెడలో టై వదులు చేసుకొని రెండు కాళ్ళూ ఎదురుగా వున్న టేబుల్ మీద వుంచాడు. ఓ నౌకరు వచ్చి కాళ్ళకు వున్న షూ, సాక్సు విప్పాడు. మరో నౌకరు ట్రేలో మంచినీళ్ళ గ్లాసు తీసుకొని వచ్చి ఎదురుగా వుంచి వెళ్ళిపోయాడు. అలసటగా కళ్ళు మూసి సోఫాలో జారగిల పడ్డాడు మహేంద్ర.

"మానవజాతి మనుగడలో ప్రకృతి ఎన్నో అవకాశాలు కలిపించి సహకరి స్తున్నది. శాస్త్రజ్ఞులు ప్రకృతి రహస్యా లను ఛేదించి కనిపెట్టిన పరిశోధనా ఫలి తాలు విధ్వంసానికి దారి తీస్తున్నాయి. మాన వుడు వాటిని సద్వినియోగం చేసుకోడానికి బదులు, దుర్వినియోగం చేసి సర్వ నాశనా నికి కారణం అవుతున్నాడు. భగవానుడు సృష్టించిన ప్రాణికోటినంతా నశింప చేయ బోతున్నాడు. మానవుడిలో నైతిక విలు వలు శిధిలం అవుతున్నాయి. అవినీతి, అక్రమం, కపటం, స్వార్థం వ్యక్తిగత ప్రమాణాలనుంచి అంతర్జాతీయ ప్రమా ణాలదాకా పాకి, మానవాభ్యుదయాన్ని అరికడుతున్నాయి. మానవుడు, మాన వుడుగా బ్రతికే కాలం అంతరించబో తున్నది. మానవజాతి మనుగడ ఇంక సాగదు. నైతికంగా జీవించే హక్కును పోగొట్టుకున్న మానవుడు, భౌతికంగా బ్రతికే హక్కును అసలే పోగొట్టు కున్నాడు!.. ఈ కలుషిత మానవ జాతిని అంతమొందించి తీరాలి! వేరే త్రోవలేదు!!" తుది నిర్ణయానికి వచ్చాడు

డాక్టర్ మహేంద్ర.

డాక్టర్ మహేంద్ర ఉన్నట్లుండి తన పదవికి రాజీనామా చేశాడు. రాజీనామా పత్రాన్ని ప్రభుత్వానికి అందచేసి, అందుకు కారణాలు టూకీగా వివరించి, తన ఉనికిని గురించి తెలుసుకోడానికి ప్రయత్నించవద్దని హెచ్చరించాడు ప్రభుత్వాన్ని.

"మానవజాతి నైతికంగా బ్రతికే హక్కును కోల్పోయింది. అందువల్ల భౌతికంగా జీవించే హక్కులేదు!! ఆ హక్కును ఉపసంహరించడం నా తక్షణ కర్తవ్యం అని నమ్మాను. అందుకు నా మేధాశక్తిమీద, శాస్త్ర పరిజ్ఞానం మీద నమ్మకం ఉంది!!.. " డాక్టర్ మహేంద్ర రాజీనామా పత్రంలోని సారాంశాన్ని అర్థం చేసుకున్న ప్రభుత్వం హడలిపోయింది! అతని ఉనికిని కనిపెట్టి గౌరవ ప్రతిష్ట లకు భంగం లేకుండా, నిర్బంధంలోకి తీసుకోవలసిందిగా ఇంటెలిజెన్స్ ఏజన్సీకి ఆదేశం జారీ చేసింది ప్రభుత్వం. తప్పని సరి అవుతే, ఆయన్ని తుదముట్టించవల సిందిగా ఆజ్ఞాపించిందికూడా మర్నాడు వార్తా పత్రికలన్నీ బేనర్ హెడ్‌లైన్సుతో మొదటి పేజీలో ప్రకటించాయి


'డాక్టర్ మహేంద్ర క్విట్స్! మాన్ కైండ్ ఫేసెస్ డూమ్!'

'డేంజరస్ న్యూక్లియర్ సైంటిస్ట్ ఎట్ లార్జ్! నెయిబరింగ్ స్టేట్స్ ఎల ర్టెడ్!'

'డాక్టర్ మహేంద్ర వాంటెడ్ డెడ్ ఆర్ ఎలైవ్! గవర్నమెంట్ ఆర్డర్ హిజ్ ఎరెస్ట్!!"

"డాక్టర్ మహేంద్ర రన్స్ ఎమక్! త్రెటెన్స్ టు డిస్ట్రాయి మాన్‌కైండ్! ఇంటెలిజన్స్ ఏజన్సీస్ ఆన్ ది మూవ్!!"

మహేంద్రని గురించిన వార్తా ప్రసా రాలు గంటకోసారి రేడియో కేంద్రాలన్నీ ప్రసారం చేస్తున్నాయి. ఆరు రోజులు గడిచాయి. డాక్టర్ మహేంద్ర ఉనికిని కనిపెట్టలేక పోయింది ప్రభుత్వం. అణు శక్తి పరిశోధనా కేంద్రంలో పనిచేసే మిగతా శాస్త్రజ్ఞులందర్నీ ఇంటరాగేట్ చేశారు. ఏ విధమైనటువంటి ఆచూకి దొరకలేదు. ఇంటిలిజన్స్ శాఖ అసమర్థ తను గురించి వ్యాఖ్యానించాయి పత్రిక లన్నీ. ప్రపంచ ప్రభుత్వాలన్నీ తల్లడిల్లి పోతున్నాయి. ప్రభుత్వం తీవ్రమైన విమర్శ లకు గురిఅయింది. డాక్టరు మహేంద్ర మాన సికప్రవృత్తి ఒక్కరోజులో మారించికాదు. ఎంతో కాలంనుంచి ఆయన మనస్సులో ఇల్లాంటి ఆలోచనలు ఉండితీరాలి! అందుకు కారణాలు ముందుగా తెలుసుకోలేకపోయి నందుకు ప్రభుత్వాన్ని దుమ్మెత్తి పోస్తు న్నాయి పత్రికలు. ప్రభుత్వం రాజీనామా చేయడానికి సిద్ధంగా వుంది అందుకు ప్రజలు ఒప్పుకోలేదు దేవాలయాలు, మసీదులు, చర్చిలు ప్రజలతో నిండిపోయాయి చావు ఏ రూపంలో రానున్నదో, ఏ క్షణంలో రానుందో ఊహించలేకుండా ఉన్నార ప్రజలు. ప్రార్థనలు, పూజలు, యజ్ఞాలు




యాగాలు ఆగకుండా కొనసాగుతున్నాయి. హాస్పిటల్లో రోగులు వైద్య సహాయాన్ని నిరాకరిస్తున్నారు: జైళ్లల్లో ఉన్న నేరస్తులందర్నీ విడుదల చేశారు. సరాసరి దగ్గిరలో ఉన్న దేవాలయాలకీ, మసీదులకీ, చర్చిలకీ వెళ్ళి ప్రార్థనలు జరపడం మొదలు పెట్టారు. సాయుధ రక్షణతో కాని బయటికి రాని ప్రభుత్వ అధికారులు కాలినడకన బయలు దేరారు. వాణిజ్య సంస్థలు, బ్యాంకులు ఇనప్పెట్టలకు తాళాలు లేకుండా వదిలివేయబడ్డాయి. నిత్య జీవన కార్య కలాపాలన్నీ ఎక్కడివక్కడ ఆగిపోయాయి ఇంత సంచలనం రావడానికి కారణం, డాక్టరు మహేంద్ర ఇంతకు ముందు సాధించిన శాస్త్ర పరిజ్ఞాన ఫలితాల వల్లనే: బొగ్గు, పెట్రోలు లేకుండా అణుశక్తితో రైళ్లు, విమానాలు, కార్లు, స్కూటర్లు నడిచేలా చేశాడు. వందమైళ్ల లోపు ప్రయాణానికి టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేస్తున్నారు ప్రజలు: రోజులతరబడి కిందికి దిగకుండా ఎగురుతున్నాయి విమానాలు. కిందికి దిగకుండా విమానాల్లోనే హనీమూన్ ట్రిప్పులుకొడుతున్నారు నూతన దంపతులు: . ఇవన్నీ, డాక్టర్ మహేంద్ర అణుశక్తి పరిశోధనాఫలితాలు సాధించిపెట్టి ఇచ్చిన సౌకర్యాలే: ... ప్రాణికోటి నిర్మూలనకు కంకణం కట్టుకున్నానని చెప్పి మాయమైనాడంటే, ప్రపంచం అట్టుడికినట్టు ఉడక్క ఏం చేస్తుంది?—మానవజాతి అంత్యదశలోకి వచ్చింది. ఏ క్షణమో తెలుస్తే బాగుండును: ఏ రూపంలో వస్తుందో తెలుస్తే కొంత

ప్రికాషన్స్ తీసుకోవచ్చు! చావకుండా ఉండడానికికాదు!బాధలేకుండా చావడానికి!! భూగోళాన్ని బ్రద్దలు చెయ్యదలిచాడా మహేంద్ర? సముద్రాలన్నీ పొంగేలా చెయ్యబోతున్నాడా? తుఫాన్లు రాబోతున్నాయా? వాతావరణాన్ని విషతుల్యం చేయబోతున్నాడా? సూర్యగోళాన్ని చల్లార్చగలిగాడా? మరైతే తనూ చస్తాడుగా? ఎందుకు చేస్తున్నట్లు? ఏమో! ఆ దేవుడికే తెలియాలి!

* * *

ఓ మారుమూల కీకారణ్యంలోంచి ఆ నాడు అర్ధరాత్రి ఓ ఫ్లాష్‌లైట్ లాంటిది వెలిగి ఆరిపోయింది. వెంటనే ఏ దిక్కునుంచి వచ్చిందో లొకేషన్ ట్రాక్ చేసింది ఇంటెలిజన్స్ ఏజన్సీ! తెల్లవారే సరికల్లా హెలికాప్టర్లు ఆ నిర్ణీత స్థలంమీద కైవారాలు తిరిగాయి. దిగడానికి వీలుకాలేదు హెలికాప్టర్స్‌కు. సాయుధ ఏజంట్లను పారాచూట్లద్వారా దింపారు. మరో అరగంటలో ఏజంట్లు ఓ గుహ ముఖద్వారం దగ్గిరికి చేరారు. మెషీన్‌గన్లు, రివాల్వర్లు చేతుల్లో రెడీగా వుంచుకొని గుహలోకి ప్రవేశించారు. కొంతదూరం వెళ్ళాక ఒక ద్వారంలాంటిది కనిపించింది. తలుపుమీద మెల్లిగా తట్టాడు చీఫ్ ఏజంటు చేతిలో రివాల్వర్ రెడీగా వుంచుకొని.

"కమిన్." లోపల్నుంచి జవాబు! ఏజంట్లు ముఖాముఖాలు చూసుకున్నారు. తలుపు నెట్టి లోపలికి ప్రవేశించారు. డాక్టర్ మహేంద్ర ఊగుతూన్న కుర్చీలో తాపీగా కూర్చొనివున్నాడు చిరునవ్వుతో. అదొక అండర్‌గ్రౌండ్ లేబొరేటరీ!!

"మీరు నా కోసం వస్తారని తెలుసు! మిమ్మల్ని ఆహ్వానించేందుకే రాత్రి ఫ్లాష్ లైట్ ప్రసారం చేశాను. నేను నిరాయుధుడ్ని. మీ ఆయుధాలు సురక్షితంగా ముడిచివెయ్యండి! వాటికి పని కలిపించే ఉద్దేశం లేదు!" అన్నాడు డాక్టర్ మహేంద్ర.

"ఆల్‌రైట్ డాక్టర్! యుఆర్ అండర్ అరెస్టు!" అన్నాడు చీఫ్ ఏజంటు నమ్రతగా.

"సన్మానించడానికి వచ్చారనుకోలేదు .. పదండి ఐతే!" అంటూ కుర్చీపక్కనే

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
– శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-214LTEL

ఉన్న ఓ లివర్ తిప్పాడు. వెంటనే 'ఢాం' అంటూ డైనమైట్ పేలి. లేబరేటరీలో అమర్చబడి ఉన్న పరికరాలన్నీ ధ్వంసం అయినాయి. క్షణంలో మళ్లీ ఏజంట్ల చేతుల్లోకి రివాల్వర్లు రెడీగా వచ్చాయి! .... అది చూసి నవ్వుతూ అన్నాడు మహేంద్ర.

"టేకిట్ ఈజీ! ఈ మాత్రం దానికే అంత గాభరాపడితే ఎట్లా? .... పదండి పోదాం! ఇక్కడ నా కింకేం పనిలేదు."

డాక్టర్ మహేంద్రని పెద్ద బందోబస్తుతో నిర్బంధంలో ఉంచారు. గంటకోసారి ప్రముఖ వైద్యశాస్త్ర నిపుణులు, మనస్తత్వ శాస్త్రవేత్తలు ఆయన్ని పరీక్షిస్తున్నారు. భౌతికంగా, మానసికంగా ఆయనలో ఎల్లాంటి లోపమూ లేనట్లు సర్టిఫై చేశారు.

అంతర్జాతీయ న్యాయవేత్తలు, విజ్ఞాన శాస్త్రవేత్తలు, ప్రముఖ రాజకీయవేత్తలు, మతశాస్త్రవేత్తలు, వేదాంతులు సమావేశం అయినారు. డాక్టర్ మహేంద్రని ఇంటర్వ్యూ చేస్తున్నారు. తర్వాత న్యాయస్థానంలో విచారించి శిక్షించే వుద్దేశంతో. వందల సంఖ్యలో అంతర్జాతీయ పత్రికా విలేఖర్లు, కెమెరామెన్లు హాజరైనారు. రేడియో ఏజన్సీలన్నీ టెలివిజన్ నెట్ వర్కుతో డాక్టర్ మహేంద్ర ఇంటర్వ్యూని కవర్ చేస్తున్నాయి. రేడియో ఏజన్సీలు కార్యక్రమాన్ని రిలే చేస్తున్నాయి.

"మానవజాతి భవిష్యత్తులో ఏముంది? ఎంత వ్యవధిలో ముగించనున్నది? లేక



'అందరూ దొంగలే' చిత్రంలో
శోభన్ బాబు, లక్ష్మి

రక్షించబడే అవకాశాలేమన్నా వున్నాయా?" ఈ ప్రశ్నల సమాధానం కోసం రేడియోల దగ్గిరా, టెలివిజన్ సెట్ల దగ్గిరా జనం కిక్కిరిసి పోతున్నారు. ప్రాణాలు అరచేతిలో వుంచుకొని ప్రొసీడింగ్స్ వింటున్నారు, చూస్తున్నారు.

"డాక్టర్ మహేంద్ర! మీరు మానవజాతిని నిర్మూలించేస్తానని ప్రకటించారు! నిజమేనా?" ఓ ప్రముఖ న్యాయవాది ప్రశ్న.

"ముమ్మాటికి నిజమే!"

"కారణాలు వివరించగలరా?"

"ఆ బాధ్యత నాకు లేదు. అవసరం అంతకన్నా లేదు. వివరించ దల్చుకుం దేమిటో ఆరురోజుల క్రిందటే వివరిం చాను'. మహేంద్ర సమాధానం.

"మీ కార్యక్రమం కొనసాగకుండా చేసే అవకాశాలు ఇప్పుడు ఈ ప్రపంచా నికి ఉన్నాయి. ఆ విషయం గ్రహిం చారా?"

"లేవనిమాత్రం నాకు బాగా తెలుసు!" అన్నాడు మహేంద్ర.

"సరే అయితే' మిమ్మల్ని ప్రాణా లతోఉండే అవకాశం లేకుండా చేస్తే?

"ఆ పని మీకు చాతకాదు' మానవుడి బ్రతుకు కేవలం నా చేతుల్లో వుంది. ప్రస్తుతం నన్ను అంతమొందించే విధానం మీ చేతుల్లో లేదు!"

"మీరు ఇంత దారుణమైన నిర్ణయానికి ఎందుకు వచ్చారో చెప్పండి ప్రపంచాని కోసారి. కారణాలు తెలుసుకొని అయినా తృప్తిగా నశిస్తారు" ఓ ప్రముఖ వేదాంతి కోరాడు.

"నా నిర్ణయం దారుణమైంది ఏ మాత్రం కాదు. చాలా తీవ్రంగానూ, సహేతుకంగానూ ఆలోచించిన తర్వాతనే ఈ నిర్ణయం తీసుకున్నాను. మానవుడు చేస్తున్న అన్యాయాలు, అక్రమాలు హద్దులు దాటిపోయాయి. మానవత్వానికి వుండవలసిన హద్దులు దాటినప్పుడు మాన వుడు మానవుడుగా ఎందుకు బ్రతికి ఉండాలి? బ్రతికి ఉండటానికి ఏ ఒక్క మంచి కారణమూ మిగిలి వుండలేదు అందుకే మానవుడు అంతరించడం తప్పదు." .

"మీ నిర్ణయాన్ని మార్చుకునే అవకాశా లున్నాయా?"

"అవకాశాలే ఉంటే, ఈ నిర్ణయం తీసుకునే వాడ్నికాదు."

"మీరు ప్రస్తుతం నిర్బంధంలో ఉన్న పుడు, మీ ఆశయాన్ని ఎల్లా నెరవేరు స్తారో చెప్పండి" ఓ రాజకీయ ప్రము ఖుని ప్రశ్న.

"నన్ను నిర్బంధంలోకి తీసుకుంది మీరుకాదు. నాకు నేనై పట్టుపడ్డాను కావాలని మానవజాతి నిర్మూలన జర గడం అనివార్యం ఇటీజ్ నా ఓన్లీ ఎ మాటర్ ఆఫ్ టైమ్'! నేను ఆ వ్యవధి ఎంతో నిర్ణయించలేదు." మరో రెండు నిముషాలు నిశ్శబ్దంగా గడిచాయి. ఓ సెక్యురిటి ఆఫీసర్ సౌంజ్ఞ చేశాడు ఓ మూలకు. ఓ ఎలక్ట్రిక్ స్విచ్ ఆపరేట్ చేయబడింది!

డాక్టరు మహేంద్ర వెర్రిగా నవ్వడం మొదలు పెట్టాడు. ఆయన కూర్చున్న స్టీలు కుర్చీకి, పైకి కనిపించకుండా పద కొండువేల వోల్టేజితో విద్యుత్ కనెక్షన్ ఇవ్వబడింది! అంత వోల్టేజి ప్రసారం అయినా మహేంద్ర చలించలేదు! చావడం అంతకన్న జరగలేదు!!డాక్టర్ మహేంద్ర, స్థంభించిపోయి చూస్తున్న అందర్ని ఓ సారి తేరిపార చూశాడు.

"అవకాశం ఉంటే ఆఖరి క్షణంవరకు మానవుడు ఏ విధంగానైనా బ్రతికి ఉండా లనే చూస్తాడు. అవినీతి, అధర్మం, అక్రమం ఏవీ అడ్డురావు! మీరు నన్ను చంపాలని చేసిన ప్రయత్నంకూడ అదే, దేవుడు, దైవం గురించి ఆలోచించేది ఏ దోవలేనప్పుడే!!"

డాక్టరు మహేంద్ర మాటాడ్డం ఇంకా పూర్తి చేయలేదు. హఠాత్తుగా మరో మూలనుండి రెండు మెషీన్‌గన్లు ఆయని మీదికి నిప్పులు కక్కాయి. నిముషానికి ఏడు వందల సంఖ్యలో వచ్చి ఆయన్ని ఎదుర్కొన్నాయి గుళ్ళు! స్టీలు షీటుమీద గాజు గోలీలు తగిలి కింద పడిపోయినట్లు తుపాకి గుళ్లు కిందపడసాగాయి. డాక్టరు మహేంద్ర కళ్ళు కోపంతో నిప్పులు కురిపిస్తున్నాయి. ప్రపంచ ప్రముఖులందరు గజగజ వణికిపోతున్నారు. 'నో, లిస్సెన్! యూ సెట్ ఆఫ్ ఇంటర్నేషనల్ రోగ్స్!! నన్ను చంపాలని మీరు చేసిన ప్రయత్నాలన్నీ వృధా అయినాయిప్పుడు! ఇహ మిమ్మల్ని మీరు కాపాడుకోండి! నా ప్రయత్నం ఏదో చూపించి చేస్తాను!! ... ఇప్పుడే, ఇంకాసేపటికే చస్తామని తెలిసి కూడ మీ కుటిల మనస్థత్వాన్ని విడిచి పెట్టలేదు, న్యాయము, ధర్మము మీకు లేదు. నిరాయుధుడ్నిగా బందీ అయివున్న నన్ను దొంగచాటుగా హత్య చేయడానికి చూశారు—మానవజాతి మనుగడకు నేను కల్పించిన సౌకర్యాలకు ఇదేనా ప్రతిఫలం? వివాహం అయినా చేసుకోకుండా నా జీవితం అంతా శ్రమించి ప్రయోగాలతో, మానవాభ్యుదయం కోసం పాటుపడిన నా జీవితానికి మీరు ఇచ్చే పారితోషికం ఇదేనా? జాతి మత వైషమ్యాలు వదిలి పెట్టరు మీరు! సర్వ మానవ సమైక్యత అంటే మీకు నచ్చదు అందుకే ఫలితం అనుభవించండి. ఇదిగో చూడండి!" కోటు జేబులోంచి ఓ చిన్న సీసా బయట తీశాడు మహేంద్ర.

"ఈ సీసాలో ద్రవపదార్థం రెండు ఔన్సులు. ఇది వాతావరణంలో కలిసిన పదిగంటల కాలంలో ఈ భూగోళం మీద, సముద్రాల అడుగున ఉన్న ప్రాణికోటి

---

★ ఒక భర్త అర్ధరాత్రి డాక్టర్‌కు ఫోన్ చేశాడు తన భార్యకు సీరియస్‌గా వుందని, వెంటనే రమ్మని, డాక్టర్ రోగ లక్షణాలు అడిగి— తాత్కాలికంగా తగ్గే ఉపాయం చెప్పి, మర్నాడు వస్తానని, చివరన ఇలా అడిగాడు. "ఎవరికైనా ఈ జబ్బు రెండోసారి రావటం నే నెక్కడా వినలేదే?" అని.

"కానీ డాక్టర్! రెండో పెళ్ళాం ఉంటుందనికూడా వినలేదా మీరు."

—రంకిరెడ్డి రాము, కాకినాడ-3

నశిస్తుంది! చెట్టు చేమల పెరుగుదల స్థంభించిపోతుంది. ఈ పదార్థం వాతావరణాన్ని కలుషితం చేయడానికి ఆ వ్యవధి చాలు!! దీన్ని తయారు చెయ్యడానికే నా పదవికి రాజీనామా చేసి అంతర్ధానమైనాను. ఆ విధంగా మానవజాతి బ్రతికి ఉండటానికి ఆరు రోజులు వ్యవధిలో ఓ స్పోర్టింగ్ ఛాన్స్ ఇచ్చాను. ఈ పదార్థం తయారు చేసే ఫార్ములా నా నాలుక మీద ఉన్నది. ఎన్నో సంవత్సరాల క్రితమే ఈ ఫార్ములా తయారు చేయబడింది! ఇంతే కాదు! భూమిని రెండు ముక్కలుగా విడదీసే అణుశక్తి గల డివైస్ సిద్ధం చేసి ఉంచాను! టైమ్ రిలే డివైస్ అది! ఫ్యూజ్‌చేసి వుంచాను! ఇల్లాంటి డివైస్‌తోనే చంద్రమండలాన్ని ముక్కలుగా ఎక్స్‌ప్లోడ్ చేసే అవకాశాలు నా దగ్గరున్నాయి. కాని మానవుడు ఏ విధంగా అయినా మారుతాడేమో అని ఎదురు చూశాను. ఫలితం కనిపించలేదు. శాస్త్ర పరిజ్ఞానం పెరిగినకొలది మానవుడిలో నైతిక విలువలు నశిస్తున్నాయి. ధర్మం, న్యాయం లేకుండా ప్రవర్తించి తోటి మానవుల్నే హింసిస్తాడు! స్వార్థం, అవినీతి అవధులు దాటుతున్నాయి. ఆదర్శాలు, ఆశయాలు అడుగంటిపోతున్నాయి. ఎన్ని కోణాల్లోంచి చూసినా బ్రతికి ఉండటానికి బెనిఫిట్ ఆఫ్ డౌట్' లేకుండా చేసుకున్నాడు, మానవుడు అంతరించడం అనివార్యం!'' గంభీరంగా చుట్టూ ఓసారి కలయచూశాడు డాక్టర్ మహేంద్ర.

అక్కడ చేరిన ప్రపంచ ప్రముఖులందరూ మోకాళ్ల మీద నిలుచున్నారు. ఆఖరి ప్రార్థనలు కాబోలు, తలలు వంచి భగవానుడికి శ్రద్ధాంజలి సమర్పిస్తున్నారు. టెలివిజన్‌ద్వారా ఈ దృశ్యాన్ని చూస్తున్న ప్రపంచ ప్రజానీకం అదే పనిచేస్తోంది! పొత్తిళ్లలో ఉంచుకున్న పసిపాపలను కన్నీళ్ళతో హృదయాలకు హత్తుకుంటున్నారు ప్రపంచ మహిళలు. ఇదంతా ఏమిటో తెలుసుకొనే వయస్సులేని చిన్న పిల్లలు బిక్కముఖాలతో తమ తల్లి-తండ్రుల్ని చూస్తున్నారు. తాము ఎందుకు నశిస్తున్నారో తెలుసుకున్న ప్రజానీకం పశ్చాత్తాపంతో కుమిలిపోతోంది. ప్రపంచంలో ఎక్కడ చూసినా హా హా కారాలే! ప్రాణభిక్ష పెట్టమని దైవాన్ని ప్రార్థించే వాళ్లే!

"డాక్టర్! . మీ మీద జరిగిన హత్యా ప్రయత్నాలన్నీ మన్నించి కరుణించండి! బ్రతికి ఉండడానికి, విధిలేక మానవుడు చేసిన కుటిల ప్రయత్నాలు అవన్నీ! మానవుడి చావు బ్రతుకులు మీ చేతులో ఉన్నాయి ఇప్పుడు మానవుడ్ని శిక్షించడానికి, సృష్టించిన ఆ భగవానుడికే హక్కు ఉన్నది మానవుడు నైతికంగా బ్రతకడానికి హక్కు ఎల్లా పోగొట్టుకున్నాడో. ఆ మానవుడ్ని చంపడానికి నైతికంగా హక్కు మీకూ లేదు....మిమ్మల్ని చివరిసారిగా ప్రార్థిస్తున్నాను డాక్టర్!'' ఓ




ప్రముఖ వేదాంతి ప్రాధేయపడ్డాడు.

"భగవంతుడు మానవుణ్ణి ధర్మ చింతనతో బ్రతకమని చెప్పాడు. ఒకళ్ళ నొకళ్ళని నాశనం చేసుకోమని చెప్పలేదు. ..ఏ మత సారాశం తీసుకున్నా అదే అర్థం వస్తుంది మానవుడి పురోగ మనాన్ని ఆశిస్తూనే శాస్త్రజ్ఞుడు ప్రయో గాలు చేసి సత్ఫలితాలను అందిస్తాడు. శాస్త్రజ్ఞుడికి ఔదార్యం పుట్టుకతో వస్తుంది. ఔదార్యం లేనిదే శాస్త్రజ్ఞుడు కాలేడు. ఆ ఔదార్యంతోనే మానవుడి అభ్యుదయాన్ని కోరుతూంటాడు. శాస్త్రజ్ఞుడు కనిపెట్టిన ఫలితాలను దుర్వినియోగం చేసి, అతనికి కళంకం ఆపాదిస్తున్నారు ఆ విధంగా శాస్త్రజ్ఞుడు నిందితు డౌతున్నాడు." అన్నాడు మహేంద్ర.

"ప్రాణికోటిని సృష్టించటం చాతకాని మీకు నాశనం చేయడానికి హక్కు ఎక్క డ్నుంచి వచ్చింది?" ఓ తర్కశాస్త్రవేత్త ప్రశ్నించాడు.

"అందుకే విచారిస్తున్నాను న్యాయ స్థానాలకు ఓ మనిషిని శిక్షించి ఉరితీసే హక్కు ఎట్లా వచ్చింది? అణ్వస్త్రాలను పేల్చి వాతావరణాన్ని కలుషితం చేసే హక్కు ఎవరిచ్చారు? "

"డాక్టర్! మానవుడికి ఓ అవకాశం ఇవ్వండి. పరివర్తనచెంది తన ప్రవర్తన మార్చుకోడానికి కొంత వ్యవధి ఇవ్వండి. అప్పటికీ మార్పు చెందకపోతే మీ నిర్ణ యాన్ని కొనసాగించండి. ప్రపంచం తర పున మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను డాక్టర్!"

"లాభం ఉండదు! మానవజాతి కుళ్ళి పోయింది. అవినీతితో కుళ్ళిన భాగాన్ని భూగర్భితం చెయ్యాలి. పోగా మిగిలిఉండే సన్మానవులు చాలా కొద్దిమంది! వారికి మనుగడ సాగదు. రాతి యుగంనాటి పరి

ణామాలు వచ్చి బ్రతకలేరు. కుళ్ళిన భాగంతోపాటు....!!''

''ఆ కొద్ది మానవులకోసం అయినా, మీ ప్రయత్నం విరమించుకోండి! ఈ విధంగా మానవుడు పతనం కావడానికి చాలా వ్యవధి పట్టింది! పునర్నిర్మాణం కావాలన్నా వ్యవధి కావాలి డాక్టర్! ప్రపంచ ప్రభుత్వాలన్నీ అందుకు పూర్తి బాధ్యతలు తీసుకుంటాయి.''

''ఆ ప్రభుత్వాలని నడిపించే మానవుల్నే ముందుగా తుదముట్టించాలి! అర్హత ఉన్నా లేకపోయినా పదవుల కోసం వాళ్లు చేసే అవినీతి పనులు, హత్యలు. అధికారంకోసం వాళ్ల తినేగడ్డి ప్రజలను అధోగతికి తెచ్చింది.'' అన్నాడు మహేంద్ర.

''మీ సలహా ఏమిటో చెప్పండి! ప్రపంచదేశాలు పాటిస్తాయి శ్రద్ధా భక్తులతో.''

''మానవుడు శాంతియుతంగా, ధర్మ చింతనతో బ్రతకడానికి ప్రయత్నించాలి. కపటవైఖరి మార్చుకోవాలి! ప్రపంచంలో అన్నిమూలలా ఆకలి దప్పులు లేకుండా ఆహారం సమానంగా పంపకం జరగాలి. అభ్యుదయం, ఆదర్శాలతో ఈ భూగోళం కళకళ్లాడాలి. అందుకు ఒకటే దోవ! ప్రపంచ ప్రతినిధులతో ఒకే ఒక ప్రపంచ ప్రభుత్వం ఏర్పడాలి!''

''ఆ ప్రభుత్వానికి ఆధిపత్యం వహిస్తారా మీరు డాక్టర్?''

''నేను సైంటిస్టుని! రాజ్యాంగం నడపడం నాపని కాదు. ప్రపంచంలో అసమాన ప్రజ్ఞాప్రతిభ లున్న రాజకీయ దురంధరులు ఎందరో ఉన్నారు. నిరాడంబరులై, నీతినియమాలు ఉల్లంఘించకుండా, మార్గదర్శకులుగా పాలించ గలిగే మహానాయకు లెందరో ఉన్నారు. అవినీతితో కూడిన కలుషిత రాజకీయ సుడిగుండాలలో పడిపోయి గ్రహణం పట్టి ఉన్నారు. తగిన విద్య, మానసిక వికాసంలేని అమాయక ప్రజలు వారిని గుర్తించలేక పోతున్నారు. కపట రాజకీయ వినాయకులు కుక్క గొడుగుల్లా పెరిగిపోయి స్వార్థ ప్రయోజనాలకోసం ప్రపంచాన్ని ఈ విధముగా తయారు చేశారు!'' అన్నాడు మహేంద్ర.

'ప్రపంచ ప్రభుత్వ రాజ్యాంగాన్ని నడిపే సమర్థులు మీకు అండగా ఉండి సహకరిస్తే మీరు కేవలం 'ఫిగర్ హెడ్'గా అయినా ఉండి ప్రపంచ ప్రభుత్వాన్ని నడపాలని కోరుతున్నాం డాక్టర్!''

''నా జీవితం ఆఖరిక్షణం వరకు మానవాభ్యుదయాన్నే నేను కోరేది! సరే! మానవుడు మానవుడుగా బ్రతకడానికి ఇంక అవకాశం ఇవ్వడానికి అభ్యంతరం లేదు!'' అన్నాడు డాక్టర్ మహేంద్ర.

''డాక్టర్! ఆ సైంటిఫిక్ డివైస్ సంగతి మర్చిపోతారేమో?''

''లేదు! మర్చిపోను!!'' అన్నాడు మహేంద్ర చిరునవ్వుతో.

"మరి ఆ సీసాలో ద్రవ పదార్థం మాట!?"

"దాన్ని న్యూట్రలైజ్ చేస్తాను."

"ఇంకేమైనా డివైసెస్ తయారుచేసి ఉంచారేమో. గుర్తుంచుకోండి డాక్టర్!"

మర్నాడు పత్రికలన్నీ చల్లని వార్తలను ప్రకటించాయి. డాక్టర్ మహేంద్రతో ఇంటర్వ్యూ జరిపి. మానవజాతిని రక్షించడానికి పాటుపడిన ప్రముఖులందర్ని కొనియాడాయి పత్రికలన్నీ.

"మాన్‌కైండ్ సేవ్డ్ ఫ్రమ్ టోటల్ ఎన్హిలేషన్! మహేంద్ర సీస్ రీజన్స్!"

"వరల్డ్ గవర్నమెంట్ ఫాంమ్డు: డాక్టర్ మహేంద్రలీడ్స్!"

"మాన్‌కైండ్ గెట్స్ ఫ్రెష్‌లీజ్ ఆఫ్ లైఫ్! సేవ్డ్ ఫ్రమ్ కెటాస్ట్రోఫ్!!'

"ఆల్ ఎఫర్ట్స్ ఫెయిల్డ్ టు ఎలిమినేట్ మహేంద్ర! వరల్డ్ సక్కుంబ్స్ టు హిజ్ డిమాండ్స్!"

* * *

సోఫాలో కళ్ళు మూసుకొని జేరగిలబడి కూర్చున్న డాక్టర్ మహేంద్ర ఉలిక్కిపడి కళ్లు తెరిచి చూశాడు! కాఫీకప్పు ట్రేలో ఉంచి నౌకరు ఎదురుగా వచ్చి నిలుచున్నాడు. కాఫీ కప్పు అందుకుంటూ తనలో తాను చిరునవ్వు నవ్వుకున్నాడు. కాఫీ చప్పరిస్తూ ఆలోచిస్తున్నాడు డాక్టర్ మహేంద్ర.

మానవజాతిని రెండౌన్సుల ద్రవపదార్థంతో నశింపచేసే రసాయినిక ఫార్ములా ఏమిటా అనో, లేక భూగోళాన్ని రెండు ముక్కలుగా విడదీయ గలిగే అణుశక్తి టైమ్‌రిలే డివైస్ ఏదైనా ఉంటుందా అనో, అయిఉండాలి ఆ ఆలోచన!!! ★




# శ్రీ బాలాజీ వైద్యశాల

డా॥ పి. కుమారస్వామి దేవర

ట్రావెలర్స్ బంగళారోడ్. ఫోన్ 551, తెనాలి (ఏ. పి.)

బ్రాంచి : 9-D, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

## దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట, సంభోగ కాలమందు అకస్మాత్తుగా అంగము కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక డోస్‌తోఎన్నడూ కని విని ఎరుగనంత వీర్య స్తంభన కలిగి హాయి నిచ్చును. అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది. స్వస్థులు) కుష్ఠు - బొల్లి, చర్మవ్యాధులు, హెర్నియా (గిలక), పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.

పరిబీజము (బుడ్డ) హెర్నియా మూత్ర వ్యాధులు, ఆపరేషన్‌లేకుండ బాగుచేయబడును. స్వయంగా వచ్చి సంప్రదించవలెను.